జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం | 19 | ఆగస్టు | 2025 | పేజీలు: 14

## వైభోవంగ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

స్వామివారిని దర్శించుకున్న తాండూర్ ఎమ్మెల్యే 2





## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**కలెక్టరేట్ మహేశ్వరం,ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (70) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ - 39,మున్సిపల్ శాఖ - 6,ఎడ్యుకేషన్ -9, ఇంటర్మీడియట్ బోర్డు - 6,సివిల్ కోర్టు - 1,పోలీసు శాఖ - 2, డీఆర్ డిఓ (పెన్షన్)- 2 ఎంపిడివో - 1,పంచాయతీ రాజ్ - 2హౌసింగ్- 1,వ్యవసాయ శాఖ - 1 ..మిగతా 2లో

## బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న..

### ఎమ్మెల్యే శ్రీ గణేష్



**సికింద్రాబాద్ / కంటోన్మెంట్ ఆగస్టు 18 ( ప్రజా జ్యోతి ):** బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్నఅని పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప పోరాట యోధుడు ఆయనను ఆదర్శనంగా తీసుకుని ఆశయ దిశగా సాగాలని కంటోన్మెంట్ ఎమ్యెల్యే శ్రీ గణేష్ తెలిపారు .సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమం సోమవారం జయ నగర్ కాలనీ లోగ అయన విగ్రహం వద్ద బోయినపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరై , కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజనులకు కూడా ..మిగతా 2లో



## సిద్ధుల గుట్ట దేవాలయ అభివృద్ధికి కృషి

### సిద్దుల గుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎసిపి శ్రీకాంత్ గౌడ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

### శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి):** సిద్దుల గుట్ట దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దుల గుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర మహెూత్సవ కార్యక్రమం సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆలయ అర్చకులు ..మిగతా 2లో

## శ్రీ ఏకాంబరి రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

### పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

### చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

బషీరాబాద్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి: దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన నీళ్లపల్లి, జలాల్పూర్, ఇస్మాల్పూర్ అడవి ప్రాంతంలో లోయలో వెలిసిన ఏకాంబరి రామలింగేశ్వర దేవాలయం ప్రతి శ్రావణమాసంలో చుట్టుపక్కల ఉన్న కర్ణాటక రాష్ట్రం, మహబూబ్ నగర్ డిస్టిక్, తెలంగాణ ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు ఆలయానికి చేరుకొని నెల రోజులు శ్రావణమాసం ముగింపుతో ఆలయానికి చేరుకొని మొక్కలు తీర్చుకోవడం ..మిగతా 2లో





## బహుజనుల ధీరుడు సర్వాయి పాపన్న



మొదటి పేజీ తరువాయి...

రాజ్యాధికారం ఉండాలని పోరాడి సాధించిన గొప్ప పోరాట యోధుడని,మహారాష్ట్ర ప్రాంతంలో ఛత్రపతి శివాజీ, దక్షిణాదిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలులపై దండెత్తి రాజ్యాధికారాన్ని సాధించారని అన్నారు, గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన వీరుడు బహుజనులకే రాజ్యాధికారం దక్కాలని 17వ శతాబ్దంలోనే గొంతెత్తి నినదించడమే కాదు.. పిడికిలి ఎత్తి పోరాడి గెలిచిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేసారు ,రాచరికపు వ్యవస్థలో శిస్తు కట్టించుకుని అణిచేయడమే తప్ప పరిపాలన అంటే ఏంటో తెలియని చీకటి రోజుల్లో అట్టడుగువర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడు అని జమిందారులు,భూస్వాములపై పోరాటం చేసి, సామాన్యులకు సంపద పంచిన వీరుడని,ఒక సామాన్య వ్యక్తి ఎలాంటి ఉన్నత శిఖరాలకు అయినా చేరుకోవచ్చని నిరూపించిన పోరాటయోధుడని,తెలిపారు అయన ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని చెప్పారు. ఆత్మాభిమానం కోసం, అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన సర్దార్ సర్వాయి పాపన్న ఆ తర్వాత చరిత్రనే తిరగరాశాడు. అని అన్నారు

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బద్దం బల్వంత్ రెడ్డి , ముప్పిడి మధుకర్,మారుతి గౌడ్, స్థానిక గౌడ సంఘం నాయకులు ,తదితరులు పాల్గున్నారు .

## వైభోవంగ శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

### స్వామివారిని దర్శించుకున్న తాండూర్ ఎమ్మెల్యే

**తాండూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** :వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం జినుగుర్తి గ్రామ శివారులో వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు వైభోవంగా జరిగాయి. శ్రావణమాసం చివరి వారంలో జరిగే ఈ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఇట్టి ఉత్సవాలకు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ చైర్మన్ రవి గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, పెద్దేముల్ మాజీ జెడ్పిటిసి ధార సింగ్, పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. ఆలయం వద్ద మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. శ్రీ రామలిం గేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు పురస్కరిం చుకొని తాండూర్, పెద్దేముల్ మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు భారీగా తరలి వచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, హిందూ ఉత్సావక కమిటీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, శ్రీ రామలింగేశ్వర దేవాలయ మాజీ చైర్మన్ ప్రవీణ్ గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజ్మాత్ అలీ, తులసి రాం సింగ్, కాంగ్రెస్ నాయకులు శాంప్ప, శ్రీనివాస్ గౌడ్,హర్ష వర్ధన్ రెడ్డి, మల్ రెడ్డి,రఘు కిషోర్, రాము, ,నరేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యశ్వంత్, భాస్కర్, గోపాల్, తదితరులు ఉన్నారు.

# శ్రీ ఏకాంబరి రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి...

జరుగుతుంది, బషీరాబాద్ మండలం లోని ఏకాంబరి రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో సోమవారం రోజు ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి వారికి ఆలయ కమిటీ వారు, అర్చకులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ అడవి ప్రాంతంలో సప్త కోణాల నడుమ వెలసిన శ్రీ ఏ కాంబరి రామలింగేశ్వర స్వామి శ్రావణ మాసం ముగింపు సందర్భంగా తాండూర్ నియోజకవర్గం, కొడంగల్ నియోజకవర్గం, బషీరాబాద్ మండలం వివిధ గ్రామాల నుంచి కర్ణాటక నుంచి భారీ ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. రైతులందరికీ మంచి పంటలు పండి ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని రామ లింగేశ్వర స్వామిని కోరుకుంటున్నామని అన్నారు.



ఘనంగా రథోత్సవం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏ కాంబిరి రామలింగేశ్వర స్వామి రథోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలతో ముస్తాబ్ చేసి

పూజారులచే ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు రథోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు రథాన్నిలాగి ఘనంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఆలయ కమిటీ, తాండూర్ గ్రామీణ సీఐ నగేష్, బషీరాబాద్ ఎస్ఐ నుమాన్ ఆలీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,ఎకాంబరి రామలింగేశ్వర దేవాలయం చైర్మన్ పట్లోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్ వెంకటేష్ మహారాజ్, మండల యూత్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్ నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీకే పెంటప్ప,పి. కె నర్సింలు మాజీ ఎంపీటీసీ బాబు నాయక్,నర్సప్ప, ఢిల్లీ వెంకటప్ప,సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,మాజీ సర్పంచ్ కేశవ్ రావు, భగవాన్,రాజు , ఆలయ కమిటీ డైరెక్టర్లు,గ్రామ పెద్దలు ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.






# సిద్ధుల గుట్ట దేవాలయ అభివృద్ధికి కృషి

మొదటి పేజీ తరువాయి...

పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, శంషాబాద్ ఎసిపి శ్రీకాంత్ గౌడ్ శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు.

అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు, ఏసిపి శ్రీకాంత్ గౌడ్ కు ఆలయ పండితులు దేవాలయ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్ధులగుట్ట దేవాలయం ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రమని ఈ దేవాలయానికి శంషాబాద్ మండలమే కాకుండా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల నుంచి వేలాదిగా భక్తులు ప్రతినిత్యం వచ్చి పూజలు నిర్వహిస్తూ ఉంటారన్నారు. వెండికొండ సిద్దేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండే విధంగా స్వామివారి దీవించాలని వేడుకున్నట్లు తెలిపారు.జాతర మహోత్సవాలు ఏర్పాట్లను నిర్వహించిన దేవాలయం ఈవో కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ గుప్తా, రాచమల్ల సిద్దేశ్వర్, బండి గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, సంజయ్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్, మెరుగు సురేష్, మేకల వెంకటేష్, బొబ్బిలి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, కొనమోల శ్రీనివాస్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...



దరఖాస్తులు అందాయని అనంతరం జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల, గ్రామ స్థాయిలో యూరియా వాడకంపై కెమికల్స్ తగ్గించే విధంగా రైతులకు అవగాహన సదస్సును ఆదర్శరైతులు, డీపీఓలు గ్రామ స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తెలియజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ వాడకంలో కెమికల్స్ ఎక్కువగా ఉంటాయని వాటిని వాడితే కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా వన మహోత్సవంలో ఆయా శాఖలకు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఆయా స్థాయిలోని ఇండ్లకు పేమెంట్స్ త్వరితగతిన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలితే కూలని... మాకేంటి...?

**ఆర్అండ్ బి.అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు...?**

**ప్రాణాలు పోతే తప్ప స్పందించరా...?**

**ప్రమాదంలో కోట్ పల్లి అలుగు...?**





**ధారూర్ ఆగస్ట్ 18(ప్రజా జ్యోతి )** కూలితే కూలని మాకేంటి అన్నట్లుగా ఉంది ఆర్ అండ్ బి అధికారుల పనితీరు అని ప్రజలు అంటున్నారు .కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు ఉధృత్వంగా ప్రవహిస్తుండడంతో వరద ఉధృత్వానికి అలుగు కల్వర్టు ఏ విధంగా ఉందో ఆర్ అండ్ బి అధికారులు చూసిన పాపాన పోలేరని ప్రజలు విమర్శిస్తున్నారు.భారీ వర్షాల కారణంగా నిత్యం నాగ సముందర్ నుండి ధారూర్ వైపు ఎన్నో వాహనాలు వెళుతుంటాయని అలుగు ప్రాంతంలో పడిన రంధ్రం రాత్రి వేళలో కనపడదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు పడుతుండడంతో వరద నీరు అలుగు ప్రాంతంపై ప్రవహించడంతో ధారూర్ రాకపోకలు నిలిచిపోతున్నాయని. వరద నీరు ఉధృత్వంగా ప్రవహించడంతో 50 లక్షల రూపాయలతో నిర్మించిన కల్వర్టు ప్రస్తుతం ప్రమాదంలో ఉందని ముందస్తుగా చర్యలు తీసుకొని బాగు చేయాలని వాహనదారులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.ప్రమాదంలో కల్వర్టు ఉంటే ఆర్ అండ్ బి అధికారులు చూసిన పాపాన పోలేరని కల్వర్టు ప్రక్కలో పెద్దపెద్ద రంధ్రాలు పడ్డాయని ఎప్పుడు వరద ఉధృత్వనికి కొట్టుకుపోతుందోనని అంటున్నారు.గత వారం జిల్లాస్థాయి అధికారులు పర్యటనలు చేసిన కల్వర్టు ప్రక్కలో ఏర్పడ్డ గుంతలను చూడలేకపోయారని ప్రజల ప్రాణాలు పోతే తప్ప ఆర్ అండ్ బి అధికారులు స్పందించారా అని ప్రజలు మండిపడుతున్నారు.ఆర్ అండ్ బి అధికారుల పనితీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని ప్రమాదంలో ఉన్న అలుగు కల్వర్టును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదం నుండి కల్వర్టును కాపాడాలని ఉన్నదాన్ని కాపాడుకోకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవని ప్రజలు అంటున్నారు.

## సుభాష్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పరిగి, ఆగష్టు 18 (ప్రజాజ్యోతి) :**స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకత ఉద్యమాన్ని నడిపించినటువంటి సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా, ఆయన విగ్రహానికి పూలమాల వేసి పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హంస వాహిని విద్యాల యంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**గోపికలు, చిన్ని కృష్ణుని వేషధారణలో చిన్నారులు**

**అలరించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు**

**పండుగ విశిష్టతను వివరించిన పాఠశాల నిర్వాహకురాలు సంధ్యారాణి**






**తాండూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణంలోని శ్రీ హంసవాహిని విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు గోపికలు చిన్ని కృష్ణుని వేషాధారణలో వచ్చి అందరినీ అలరించారు. అలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను తెలిపే విధంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని మైమరివించేలా నిర్వహించారు. ఇట్టి ఉత్సవాలలో భాగంగా ఉట్టి కొట్టడం ఒక ముఖ్యమైన కార్యక్రమంగా కొనసాగింది. ఎత్తైన ప్రదేశంలో ఉంచిన పెరుగు, ఇతర పదార్థాలతో నింపిన ఉట్టిని కొట్టడానికి చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు పెరుగు, వెన్న దొంగిలించి అయన లీలలను గుర్తుచేసెల ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ అన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మొమిన్ పేట్ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



**మోమిన్ పెట్ ఆగస్టు 18ప్రజా జ్యోతి** ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు వేమారెడ్డి బాగ్దాద్ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ కృష్ణ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందయ్య రవీందర్ మోహన్ పాల్గొనడం జరిగింది

## ఇండస్ వ్యాలీ స్కూల్‌లో నేతాజీకి ఘన నివాళులు అర్పించిన విద్యార్థులు



**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ఇండస్ ర్యాలీ స్కూల్లో సుభాష్ చంద్రబోస్ గారి వర్ధంతి సందర్భంగా ఇండస్ వ్యాలీ స్కూల్ లో యాజమాన్యం మరియు విద్యార్థులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన జాతీయవాద నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్. 1897 జనవరి 23న ఒడిశాలో జన్మించారు. 'నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను' అని యువతను ఉత్తేజపరిచి 'ఆజాద్ హింద్ ఫౌజ్' స్థాపించి బ్రిటిషర్లకు చుక్కలు చూపించారన్నారు. 1945 ఆగస్టు 18న సుభాష్ చంద్రబోస్ ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలిపోయిందని, విమానం కూలిపోయినప్పటికీ ఆయన మరణం మాత్రం ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందని, భారత స్వాతంత్ర్య సమరంలో అలుపెరుగని పోరాటం చేసి, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. అదేవిధంగా వరుస సెలవుల కారణంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని సోమవారం జరుపుకున్నారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుల్కచర్ల మండల కేంద్రంలో భారీ వర్షాలు

**ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించిన కుల్కచర్ల మండల ఎస్సై రమేష్ కుమార్**



**కుల్కచర్ల మండలం ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** కుల్కచర్ల మండల కేంద్రంలో గత మూడు రోజులుగా భారీగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో కుల్కచర్ల మండలంలో ఉన్న ప్రజలు లో తట్టు ప్రాంతాల ప్రజలు అప్రమతంగా ఉండాలని చెరువులు వాగులు కుంటలు వాగులు వద్దకు వెళ్లరాదని విద్యు త్ స్తంభాల దగ్గర నిలబడద్దని కుల్కచర్ల మండల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు

## నవీన ఆదర్శ హైస్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.



**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పురపాలక కేంద్రంలో గల నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధా, కృష్ణ వేషధారణ లతో ఉల్లాసంగా ఉత్సాహంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డి వెంకటయ్య, ప్రిన్సిపల్ డి వి నరేష్ రాజ్ , వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని

### మీర్పేట్ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందజేసిన

### గణేష్ ఉత్సవ మీర్పేట్ కమిటి అధ్యక్షుడు చిల్లంపల్లి రాజశేఖర్




**మహేశ్వరం, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ మీర్పేట్ కమిటి అధ్యక్షుడు చిల్లంపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కమీషనర్ కి రాబోయే గణేష్ ఉత్సవాలు కొరకు సదుపాయాలు గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గణేష్ ఉత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కన్వీనర్ కీసర గోవర్దన్ రెడ్డి, కో కన్వీనర్ కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏ. భీంరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ కీసర హరినాథ్ రెడ్డి ఉపాధషులు చాపిడి జంగా రెడ్డి,వాళ్ళబోజు. గోపి చారీ, గాజుల మధు, బి కాశీరం యాదవ్, బాణాల దేవేందర్,కార్యదర్శులు జి కృష్ణారెడ్డి, సాదు వేణుగోపాల్ రెడ్డి, రాంగోపాల్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర వివాహాలకు ప్రభుత్వ ప్రోత్సాహం అవసరం

### గూడఐలయ్య గౌడ్ డిమాండ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 18(ప్రజా జ్యోతి)** కులాంతర మతాంతర వివాలకు ప్రభుత్వం ప్రోత్సహించాలి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ డిమాండ గాజులరామారం చిత్తారమ్మ దేవాలయంలో ఘనంగా కులాంతర వివాహము వేడుకలు జరిగినవి గాగిల్లాపూర్ లో నివసించే మొగులప్ప ఎస్సీ మాల 22 అనూష ముదిరాజు ఇరువురు ప్రేమించుకున్నారు వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొని ఇందు బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఎమ్మార్పీఎస్ తిరుపతి నరహరి లను సంప్రదించారు వెంటనే వారు స్పందించి ఇరువురితో మాట్లాడి పేద కుటుంబానికి అండగా ఉండి పెళ్లి జరిపించారు ఈ విషయము ఏసీపీ మేడ్చల్ పోలీస్ సిహెచ్ శంకర్ రెడ్డి సూరారం పోలీస్ స్టేషన్ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ విషయం తెలిసి పుస్తె మట్టలు పెళ్లి బట్టలు అందించారు వివాహానికి దళిత సంఘాలు ప్రజా సంఘాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు భారత అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్అవి జై జేమ్స్ హిందూ బిసి మహాసభ అధ్యక్షులు మాట్లాడుతూకులాంతర మతాంతర వివాహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం రక్షణ కల్పించాలని అన్నారు సూరారం ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ పోలీసు బృందంతో

వచ్చి ఆశీర్వదించారు ప్రజా కళాకారులు ఉద్యమ నేతలు శంకర్

రాహుల్ నరహరి తిరుపతి మహిళలు పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించారు

## భారీ వర్షాలు కురవడంతో ప్రజల ప్రమాదంగా ఉండాలి

### ఎంపీడీవో విజయలక్ష్మి



**మోమిన్ పేట్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి** వానకాలం భారీ వర్షాలు కురవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు సోమవారం మోమిన్పేట్ మండల పరిధిలోని కాసుల బాధ నంది వాగు ప్రాజెక్ట్ భారీ వర్షాలు కురవడంతో ఎంపీడీవో విజయలక్ష్మి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి పోరలు తాయి గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్ళుతూ ఉంటారని వాగులు వచ్చినప్పుడు వాగులను దాటే ప్రయత్నం నంది వాగు ప్రాజెక్టు భారీ వర్షాలకు ప్రాజెక్టు నిండి యున్నది ప్రజలు చెరువుల వంక వాగుల వంక తిరగకూడదని సూచించారు అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించాలని అన్నారు జాగ్రత్తగా పోవాలని అన్నారు వర్షాలు కురవడంతో భూమి తడిసి పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు సూచనలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ సమస్యలు రోడ్ల సమస్యలను పరిశీలించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి





**మహేశ్వరం, ఆగస్టు 18,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లో న్యూ తిరుమల నగర్ కాలనీలో పర్యటించి కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల సమస్యలను పరిశీలించి అతి తొందరలోనే వాటికి పరిష్కారం చేస్తానని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రోడ్లు కానీ డ్రైనేజీ కానీ ఇలా సమస్యలు కాలనీవాసులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో కచ్చితంగా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతా అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూ తిరుమల నగర్ కాలనీ ప్రెసిడెంట్ రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణకుమార్, వెంకట్ రెడ్డి, ముత్యం రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్

**బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్**

**కొత్తూరు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు ఎం శివశంకర్ గౌడ్**

**హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సర్దార్ విగ్రహం ఏర్పాటు పై హర్షం**



నందిగామ, ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి) బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని ఆయన ఆశ సాదన కోసం

కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కొత్తూరు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ నాయకుడు ఎం శివశంకర్ గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయడాన్నీ స్వాగతిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం ఎంతో గొప్ప విషయమని శివశంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ట్యాంక్ బండుపై విగ్రహ ఏర్పాటు కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా ప్రభుత్వ పెద్దలకు

ప్రజాప్రతినిధులకు పార్టీ శ్రేణులకు ముఖ్యంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఘట్ కేసర్ లో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి




ఘట్ కేసర్, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) ఘట్ కేసర్ మున్సిపాలిటీ లో సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి ని ఘట్కేసర్ గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘట్కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్ డొంకిని బిక్షపతి గౌడ్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి. మాజీ కౌన్సిలర్లు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అద్యక్షులు వేముల మహేష్ గౌడ్ ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ మైనార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్ అన్ను బాయ్ క్రిస్టియన్ అధ్యక్షులు కృపానిధిగౌడ సంఘం నాయకులు. అన్ని పార్టీల నాయకులు. పోచారం మున్సిపాలిటీ నాయకులు

మహిళా మణులు. సంఘం కుటుంబ సభ్యులు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# మారుతి మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవం

**ప్రారంభించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్**



నందిగామ, ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన మారుతి మెడికల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మాదారం నరసింహ గౌడ్, జె శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, గోవింద్ రెడ్డి,మాదారం కృష్ణ, ప్రభాకర్ రెడ్డి,మోరా జనార్దన్ రెడ్డి పేపర్ యాదయ్య, శివ చారి సాగర్ అనిల్, ఇప్పలసూరి నగేష్, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాయన్న గూడ గేట్ నుండి కెబి దొడ్డి రోడ్డు వేయించాలి



**కేబీ దొడ్డి గ్రామ ప్రజలు**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందించిన కేబీ దొడ్డి గ్రామ ప్రజలు**

**అధికారులతో చర్చించి రోడ్డు పనులు జరిగేలా చర్యలు తీసుకుంటా**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రాయన్న గూడ గేట్ నుండి కెబి దొడ్డి రోడ్డు వేయించాలిని సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కేబీ దొడ్డి గ్రామ ప్రజలు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ శంషాబాద్ మండలం రాయన్నగూడ గేట్ సమీపం నుంచి అమలాపూర్ గ్రామం వరకు ఉన్న ఆర్అండ్ బి రోడ్డు కేబి దొడ్డి గ్రామ సమీపంలో ఒక కిలోమీటర్ వరకు పూర్తిగా పాడైపోయింది ఈ రోడ్డు పక్కన ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆ రోడ్డులో తన భూమి ఉందని కోర్టుకు వెళ్లారు. కోర్టు లో కేసు ఉందని బిటి రోడ్డు వేయకుండా కాంట్రాక్టర్ మధ్యలోనే ఆపివేశారు. ఈ కారణంగా ఏడు సంవత్సరాల నుండి పూర్తిగా రోడ్డు పాడై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది అన్నారు. మరోవైపు సుల్తాన్ పల్లి గ్రామం నుండి కేబీ దొడ్డి వెళ్లే రోడ్డు వరద తాకిడికి రాకపోకలు ఆగిపోయాయి రెండు వైపులా రోడ్డు బాగాలేక కేబి దొడ్డి గ్రామ ప్రజలు అమలాపూర్ వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కేబీ దొడ్డి గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు.దీనికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి అధికారులతో చర్చించి రోడ్డు పనులు త్వరగా జరిగేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, నాయకులు మైలారం బిక్షపతి, మల్లికార్జున్, గోపాల్, క్యామ సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ..

**సర్దార్ సర్వాయి పాపన్న జంతి వేడుకలలో పాల్గున్న ఎమ్మెల్యే మల్లా రెడ్డి ..**



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ ఆగష్టు . 18 . (ప్రజా జ్యోతి ): బోయినపల్లి లోని నల్లపోచమ్మా చౌరస్తా లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గుణ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి , ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ లు గౌరవ అతిధులుగా ఫల్గుణి సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, నివాళు అర్పించారు , ఈ సందర్భంగా మల్ల రెడ్డి మాట్లాడుతూ .. పోరాట యోధుడు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలను ఎప్పటికపుడు చైతన్య వంతులను చేయాలనీ తెలిపారు కార్యక్రమం లో , బోయినపల్లి గౌడ సంఘం నాయకులూ.వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజేంద్ర పాల్ గౌతమ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బాపిపాక యాదగిరి



**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్ ని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసిన వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాషిపాక యాదగిరి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి.సంజీవరావు, సీనియర్ నాయకులు కొమ్ము బాబు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ బలోపేతం,ఎస్సీ వర్గాల అభివృద్ధి, రాబోయే ఎన్నికల వ్యూహాలపై చర్చించారు.కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ మార్గదర్శకత్వంలో కార్యకర్తల తపనతో పార్టీ మరింత బలపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీస్ ఘనంగా ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఫెడ్ బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్ గోల్డ్ లోన్ ను టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ శ్రీమతి కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ లు ముఖ్య అతిధిగా విచ్చేసి బ్రాంచ్ మేనేజర్ ఎన్.మహేష్ తో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జితేందర్, దేవేందర్ వ్యాస, అనురాగ్రావు, రాంప్రసాద్,స్వామి,మహేష్, హేమంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన న్యూ క్లబ్ కమిటీ.



**తిరుమలగిరి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని న్యూ క్లబ్ నూతన కమిటీ సభ్యులకు మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల నూతన కమిటీ ఎన్నిక జరగగా సోమవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే ను కలిసిన వారిలో నూతన కమిటీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ప్రశాంత్,కోశాధికారి తరుణ్,సభ్యులు రాజశేఖర్,సుజయ్,విజయ్ కుమార్,సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## హైటెక్ సిటీలో అతిపెద్ద ఎక్స్పీరియన్స్ సెంటర్‌ను


# ప్రారంభించిన హవోర్త్ ఇండియా

**ప్రస్తుత తెలంగాణ షోరూమ్‌ను ప్రీమియం కొత్త లొకేషన్‌కు మార్చడం**

**మార్కెట్ డిమాండ్ వ్యూహాత్మక చర్యలతో బలమైన 2025 తొలి అర్ధవార్షిక ఫలితాలు**



**శేరిలింగంపల్లి,ఆగస్టు18 (ప్రజాజ్యోతి):** హవోర్త్, ప్రీమియం వర్క్‌ప్లేస్ సొల్యూషన్స్‌లో 2.5 బిలియన్ డాలర్ల గ్లోబల్ లీడర్, హైదరాబాద్ హైటెక్ సిటీలోని గౌరా పల్లాడియంలో తన సరికొత్త, అత్యాధునిక షోరూమ్‌ను అధికారికంగా ఆవిష్కరించింది. 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్, భారతదేశంలో కంపెనీ విస్తరణలో కీలకమైన వ్యూహాత్మక దశగా నిలుస్తుంది. హవోర్త్ యొక్క గ్లోబల్ డిజైన్ తత్వం,ఆవిష్కరణ,అలాగే ప్రీమియం,స్థిరమైన పని ప్రదేశాలపై పెరుగుతున్న కస్టమర్ డిమాండ్‌ను ప్రతిబింబించేలా ఇది ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది.ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న టాప్ 10 మిలియనీర్ నగరాల్లో స్థానం సంపాదించిన హైదరాబాద్,కార్పొరేట్ రియల్ ఎస్టేట్ పెట్టుబడుల కోసం వేగంగా ప్రధాన గమ్యస్థానంగా అవతరిస్తోంది. 2025 చివరి నాటికి 150 మిలియన్ చదరపు మీటర్లకుపైగా అంచనా వేసిన కార్యాలయ స్టాక్‌తో, ఈ నగరం హెల్త్‌కేర్, ఫార్మా, జిసిసి,ఐటి–బిపిఎం రంగాలలో గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తోంది.ఈ వృద్ధి, భవిష్యత్తు–సిద్ధంగా ఉన్న ప్రీమియం కార్యాలయ స్థలాలపై డిమాండ్‌ను మరింతగా పెంచుతోంది.మిస్టర్ హెన్నింగ్ ఫిగ్జ్, ప్రెసిడెంట్, హవోర్త్ ఇంటర్నేషనల్ ఇలా అన్నారు,ఈ షోరూమ్,భారతదేశం పట్ల ముఖ్యంగా హైదరాబాద్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల పట్ల మా అచంచల నిబద్ధతకు ప్రతీక. స్మార్ట్ డిజైన్, ఎర్గోనామిక్ దృష్టికోణం,సస్టైనబిలిటీ–ఫస్ట్ విధానంతో ఈ స్థలం, సరైన వాతావరణ శ్రేయస్సు, ఉత్పాదకతను ఎలా పెంపొందిస్తుందో స్పష్టంగా చూపిస్తుంది.ఇది కేవలం ఒక షోరూమ్ మాత్రమే కాదు, రేపటి పని ప్రదేశం ఎలా ఉండాలో చూపించే ఒక ప్రేరణాత్మక దృశ్యం.మిస్టర్.ప్రవీణ్ రావల్,వైస్ ప్రెసిడెంట్ సేల్స్, హవోర్త్ ఎపిఎసి ఇలా పేర్కొన్నారు,పట్టణ అనుసంధానం,స్థిరమైన నిర్మాణం, మరియు డిజైన్–స్పృహ ఈ మూడింటి సమన్వయం ఉన్న ప్రదేశాన్ని మేము జాగ్రత్తగా ఎంచుకున్నాము. హవోర్త్ యొక్క గ్లోబల్ డిజైన్ తత్వానికి జీవం పోసే లీనమయ్యే ప్రదర్శనలు, సహకారానికి అనుకూలమైన మండలాల ద్వారా కార్పొరేట్ మరియు వ్యక్తిగత వాటాదారులను ఆకర్షించడానికి ఈ స్థలం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది.మిస్టర్. మనీష్ ఖండేల్వాల్, మేనేజింగ్ డైరెక్టర్, హావర్త్ ఇండియా ఇలా జోడించారు,హైదరాబాద్‌లోని ఈ కొత్త ఎక్స్పీరియన్స్ సెంటర్,భారతదేశంలోని ప్రీమియం వర్క్‌స్పేస్ విభాగంలో వేగంగా పెరుగుతున్న ఉత్సాహానికి స్పష్టమైన నిదర్శనం. నేటి క్లయింట్లు కేవలం ఫర్నిచర్‌కే పరిమితం కాకుండా,సృజనాత్మకతను ప్రేరేపించే,బ్రాండ్ విలువలను ప్రతిబింబించే,ఉద్యోగుల శ్రేయస్సును పెంపొందించే స్థలాలను ఆశిస్తున్నారు.సరిగ్గా అదే అనుభవాన్ని అందించడమే మా లక్ష్యం,



హైదరాబాద్ షోరూమ్ గౌరా పల్లాడియంలో ఉన్న గ్రేడ్–ఎ, ఐజిబిసి ప్రీ–సర్టిఫైడ్ 'గోల్డ్' గ్రీన్ బిల్డింగ్‌లో స్థాపించబడింది. ఇంధన–సమర్థవంతమైన వ్యవస్థలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, హై–స్పీడ్ ఎలివేటర్లు,24%ఇ%7 నిఘాతో కూడిన ఈ భవనం, హవోర్త్ యొక్క ఎన్విరాన్మెంటల్ అండ్ సోషల్ గవర్నెన్స్ సూత్రాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంది.హవోర్త్ అభిప్రాయం ప్రకారం, అత్యుత్తమ ప్రదేశాలు ప్రజలను అభివృద్ధి చెందడానికి, తమ ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడానికి ప్రేరేపిస్తాయి. ప్రముఖ గ్లోబల్ ఫర్నిచర్ తయారీదారుగా, సంస్థ కస్టమర్లు, డీలర్లు మరియు ఇన్ఫ్లుయెన్సర్లతో భాగస్వామ్యం చేస్తూ, సమర్థవంతమైన వ్యక్తులు మరియు సమర్థవంతమైన రియల్ ఎస్టేట్‌కు దారితీసే వర్క్‌స్పేస్‌లను సృష్టిస్తోంది. హవోర్త్ యొక్క కస్టమర్–ఫస్ట్ విధానం, వ్యవస్థాపక స్ఫూర్తి, డిజైన్–ఫార్వర్డ్ ఆలోచన, మరియు బహుళ సాంస్కృతిక దృక్పథాల సమ్మిళిత ఫలితం. 1948లో స్థాపించబడిన ఈ సంస్థ, హాలండ్, మిచిగాన్ లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉంది. నేడు, హవోర్త్ 400 డీలర్లు మరియు 8,000 ఉద్యోగుల గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా, 150కి పైగా దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**కొడంగల్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ నియోజకవర్గంలోని బొమ్రాస్పేట్ మండలం చిల్ముల్ మైల్వార్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సబ్బండ కులాలు,గ్రామ పెద్దలు, అందరూ స్వచ్ఛందంగా వచ్చి ఆ విప్లవవీరుడికి ఘనంగా నివాళులు అర్పించారు ...

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ శూన్యం నుంచి సునామీ సృష్టించి బహుజనులను ఏకం చేసి గెరిల్లా యుద్ధ వ్యూహంతో దాదాపు 20 కోటలను జయించి అంతిమంగా గోల్కొండ కోటను జయించి యావత్ గోల్కొండ రాజ్యాన్ని దాదాపు 7 నెలలు పాలించాడు పాపన్న పాలనలో ప్రజలకు ఎలాంటి శిస్తులు వసూలు చేయకుండా ఒక ఆదర్శ పాలన జరుపుతూ సామాజిక న్యాయం,సమన్యాయం,సంక్షేమం ఆనాడే అందించిన ధీరుడు అని కీర్తించారు , ఆయన ఆశయాలు,సిద్ధాంతాలు 12 మందితో ప్రారంభం అయిన ఆయన సైన్యం 12 వేల మందికి ఎదిగి ఆనాడు "బహుజన రాజ్యం" అనే ఆదర్శ రాజ్యాన్ని స్థాపించి ప్రభంజనం సృష్టించిన ధీశాలి అని కొనియాడారు.

తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ట్యాంకుబండ్ పై విగ్రహ స్థాపన చేయడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలంగాణ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌడ సంఘం మరియు చిలుమూరు మైలారం గ్రామం ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిల్మూర్ మైలారం గౌడ సంఘం నాయకులు సభ్యులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో ఘనంగా శ్రీసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



### తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో శ్రీసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటగా సర్దార్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించి కొబ్బరికాయలు కొట్టి ఆయనను జ్ఞప్తికి తెచ్చుకు ంటూ అందరూ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. సర్దార్ పాపన్న గౌడ్ మామూలు కల్లుగీత కార్మికులు స్వాతంత్ర పిపాసలతో ఆయన జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి దొరలకు దేశ్ముఖు లకు నిజాం సైన్యానికి కూడా ఎదురు తిరిగి తన మిత్రుల ద్వారా పెద్ద సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని చిన్న చిన్న రాజ్యాలను ఖిల్లాలనుస్వాధీన పరుచుకుని పరిపాలించడం జరిగింది ముఖ్యంగా గోల్కొండ నవాబ్ ను ఎదిరించి గోల్కొండ ను స్వాధీనం చేసుకొని పరిపాలించిన విషయం చాలామందికి తెలియదు. ఒక బీసీ నాయకుడు పోరాట యోధుడు ఆయన తన ప్రాణాన్ని ఫణంగా



పెట్టి అందరిని స్వాతంత్ర పోరాటం చేయించి అనేక ఖిల్లాలను స్వాధీనం చేసుకోవడం పరిపాలించడం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు కూడా మన బీసీలందరూ మనకు న్యాయం జరిగే వరకూ ఉద్యమించాలి పోరాటం చేయాలని ప్రతి ఒక్క బీసీ నాయకులకు, బీసీ సంఘాల నాయకులకు మహిళలకు యువతకు పిలుపునివ్వడం జరిగింది. ఉద్యమమే ఊపిరి – అధికారమే అంతిమ లక్ష్యం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.బ్రిటిష్ ముష్కరులు నిజాం నవాబు అందరివాళ్ళ దగ్గర మనం బానిసలుగానే ఉన్నాం స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా కొన్ని అగ్రవర్ణాలే అధికారం అనుభవిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలందరిని వాడుకుని పేదరికంలో ఉంచుతున్నారు.మన పేదరికం పోవాలంటే మనకు అధికారం కావాలి. అందరూ కలిసి పోరాటం చేద్దాం అధికారం హస్తగతం చేసుకొని పేదరికం నిర్మూలనే కాకుండా ముఖ్యంగా విద్య వైద్యం ఉపాధి ఉద్యోగం అనేక రంగాలలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి విజయంసాధిద్దాం మనం పాపన్న గౌడ్ ఆశయాలను ఆచరణలో పెడదాం.అమర్ హై సర్దార్ పాపన్న గౌడ్ అని గొప్పగా వీరుడు గా పొగుడుతూ స్లొగన్స్ ఇస్తూ ఆయనని జ్ఞాపకం చేస్తూ అందరూ నివాళులర్పించడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గుల్మోర్ పార్క్ అధ్యక్షులు షేక్ ఖాసిం,బిసి రాష్ట్ర ఫెడరేషన్ అధ్యక్షులు ముదిరాజ్, కె,నరసింహ యాదవ్,నేతాజీ నగర్ ఉపాధ్యక్షులు రాయుడు ఉపాధ్యక్షులు యువత డీజే భువన్,లవణాచారి, బేరి చంద్రశేఖర్ యాదవ్, మని మేఘమాల,మహిళలు పెద్దలు అందరు పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

# నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించాలి

### ఎంపీడీవో రాధారాణి

### నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు లోపించవద్దు

### బిల్లుల కోసం బ్యాంక్ ఖాతాలు చెక్ చేసుకోవాలి

### నిర్దేశించిన గడువులో ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి




**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కొనసాగించాలని ఎంపీడీవో రాధారాణి అన్నారు. సోమవారం ఎంపీడీవో అధికారులతో కలిసి మండల పరిధిలోని చౌదర్పల్లి, కొత్తపల్లి, తక్కల్లపల్లి తండా, యాచారం, నజ్దిక్ సింగారం గ్రామాలను సందర్శించి గ్రామాల్లో లబ్ధిదారులను నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, బిల్లుల చెల్లింపు ఇతర పలు అంశాలను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఖచ్చితమైన నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు ఏ దశకు వచ్చాయోనన్న వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు వివిధ దశల్లో ఇండ్ల నిర్మాణాలను కొనసాగించిన వారంతా బిల్లుల కోసమై తమ బ్యాంక్ ఖాతాలను పరిశీలించుకోవాలని సూచించారు. బిల్లులు రాకపోతే పంచాయతీ కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని లేదంటే మండల కార్యాలయంలో అధికారులను సంప్రదించాలన్నారు. పథకంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. పలువురు అధికారులు ఎంపీడీవో వెంటనున్నారు.

# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్పల్లిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి చేసిన మేలు భావితరాలకు తెలియాల్సి ఉందని బహుజనుల కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

# శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం


### గచ్చిబౌలి సీనియర్ నాయకులు కొమ్మిరిశెట్టి సాయి బాబా



**శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** ఈ నెల 24 వ తారీకు న మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారు ముఖ్య అతిథి గా పాల్గొననున్నారు.ఈ సమావేశానికి సన్నాహకంగా రేపు మంగళవారం ఆల్విన్ ఎక్స్ రోడ్ మియాపూర్ లోని అతిథి బాంక్వెట్ హాల్ లో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కావున శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తప్పకుండ హాజరు కాగలరని కోరుతున్నాము.ఈ సన్నాహక సమావేశానికి అందరూ ఆహ్వానితులే.

# మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) :** మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు గోల్కొండ మహరాజ్ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి తూర్పు కమాన్ వద్ద గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, ముసలి బాలరాజ్, వినయ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తిగౌడ్, స్వరూప గౌడ్, రమణ, జ్యోతి పాల్గొన్నారు.

# డ్రై గంజాయి పట్టివేత



**ఘట్కేసర్ ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ ఎస్, హెచ్ వో బృందం చర్లపల్లి నుండి చెంగి చర్ల కు వెళ్లే దారిలో రూట్ వాచ్ నిర్వహించారు, టి ఎస్ 7 జె, ఎం, 8636 నంబర్ గల హీరో బ్లుస్టర్ ను స్పీడుగా వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు, దీంతో మల్కాజిగిరి లో నివాసం ఉంటున్న కిషోర్ మల్లిక్ బైక్ లో 4,900,కిలోలడ్రై గంజాయి ని తీసుకెళు ‌_ండగా పట్టు బడినట్లు పోలీసులు వివరించారు, మరో నిందితుడు మహమ్మద్ అబ్దుల్ పరారై నట్లు తెలిపారు, టేప్ చుట్టిన రెండు బ్యాగులను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడు కిషోర్ ఒడిశా రాష్ట్రానికి చెందిన వాడని, పరార్ లో ఉన్న అ బ్దుల్ ఎం జి నగర్, మౌలాలి కి చెందిన వాడని,ఇతనికి కిలో ఏడు వేల చొప్పున 5సార్లు హైదరాబాద్ కు తెచ్చి విక్రాయించినట్లు ఒప్పుకున్నాడని, వీరి వద్ద రెండు ద్విచక్ర వాహనాలు, వివో మొబైల్, ను సీజ్ చేసి కేసు నమోదు చేసుకొని కోర్ట్ కు హాజరు పర్చా మన్నారు

# బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసిన శివారెడ్డి మిత్రబృందం



**బాలానగర్, ఆగస్టు18 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్ట్ 15 రోజు గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా సోమవారం బాలనగర్ ట్రాన్స్పోర్ట్ యజమాని శివారెడ్డి, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్ కే రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడారు. ఎస్.ఐ నుండి ఏసీపీ వరకు అనేక హోదాలో అనేక ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో శాంతి భద్రతల కాపాడటం విషయంలో వెనకడుగు వేయలేదని అన్నారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం మాజీ చైర్మన్, కుక్కల రాము ముదిరాజ్, తుల్జా భవాని బట్టల షాప్ యజమాని బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపే లక్ష్యంగా సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్

## విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు

## పింఛన్ల మంజూరీ, పెంపుకై నియోజకవర్గ సదస్సు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాల్సిందే

## వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛనుదారులందరికీ పింఛన్లు పెంచాల్సిందేనని విహెచ్పిఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ అందే రాంబాబు అన్నారు. పింఛన్ల పెంపు కోసం, కొత్త పింఛన్ల మంజూరు కోసం మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నియోజకవర్గ సదస్సును నిర్వహించారు. పాల్గొన్న అందే రాంబాబు మాట్లాడారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేనేత, గీత కార్మికులకు పింఛన్లు పెంచుతానని చెప్పి 20 నెలలు గడుస్తున్న నేటికీ అమలు కావడం లేదన్నారు. చేయూత పొందాల్సిన పింఛనుదారులందరికీ పింఛన్లు పెంచి ప్రభుత్వం అండగా నిలవాల్సి ఉండగా వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు ప్రదర్శిస్తుందన్నారు. వికలాంగులకు ఉచిత బస్ పాస్ కల్పన, కొత్త పింఛన్లు మంజూరు, వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పింఛన్ల పెంపే లక్ష్యంగా సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్లో లక్షలాదిమంది పింఛనుదారులతో నిర్వహించే చలో హైదరాబాద్ వికలాంగుల మహా గర్జనకు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పింఛనుదారులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. పింఛన్ల పెంపుకై ఇతర అన్ని సమస్యల పరిష్కారానికై జరగనున్న చలో హైదరాబాద్ విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు నరేందర్ మాదిగ ఎలీషా మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు ఇంజన్ వెంకటస్వామి మాదిగ, వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల వెంకటేష్, ప్రచార కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## నందిగామ మండల నాయి బ్రాహ్మణ సంఘం

## అధ్యక్షుడు జె చంద్ర శేఖర్ నాయి, ప్రభుత్వాన్ని డిమాండ్



**నందిగామ, ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నందిగామ మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు జె చంద్రశేఖర్ నాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమి, బుట్టలేని నాయి బ్రాహ్మణులు కేవలం కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, వెనుకబడిన నాయి బ్రాహ్మణులు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ లో ఏర్పాటు చేయబోయే నామినేటెడ్ పదవుల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశాలు కల్పించాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నాయి బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందనే భరోసా, విశ్వాసంతో ఉన్నామన్నారు.

# బాలాపూర్ గణేషుడి దర్శనానికి కెఎల్ఆర్ ని ఆహ్వానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

## వీఐపీ, సామ్యాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం, ఆగష్టు 18,(ప్రజా జ్యోతి)** బాలాపూర్ గణేషుడి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని కోరారు. అంగరంగ వైభవంగా ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 5 వరకు విఘ్నేశ్వరుడికి విశేష పూజలు అందిస్తామని కేఎల్ఆర్ కు తెలిపారు.స్వామి వారి దర్శనార్థం సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకటి శ్రీహరి సహా ప్రభుత్వ పెద్దలను ఆహ్వానించాలని లక్ష్మారెడ్డిని ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి కోరారు.

సెప్టెంబర్ 5న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లంబోదరుడి లడ్డూ వేలం పాట అశేష జనవాహిని మధ్య జరగనుందని బాలాపూర్ కాంగ్రెస్ నేతలు ఏల్మేటి అమరేందర్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, జంగయ్య, శ్రీధర్ సహా పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీఐపీలు, సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిషనర్ సరస్వతి ని కేఎల్ఆర్ కోరారు. స్వచ్ఛందంగా బాలాపూర్ బొజ్జగణపయ్యకు సేవలు అందించాలని కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న సూచించారు.

## వినాయక చవితి నవరాత్రులు

# ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

### సీఐ వెంకటసుబ్బయ్య





**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) :** వినాయక చవితి నవరాత్రులు సమీపి స్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు కూకట్ పల్లి పోలీసులు సిద్ధమవుతున్నారు. కూకట్ పల్లి సీఐ వెంకటసుబ్బయ్య భద్రతా ఏర్పాట్లపై ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సీఐ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితిఉత్సవాలను ప్రశాంతంగా, శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండ పాల నిర్వాహకులు పోలీసులతో సహక రించాలని సీఐ వెంకటసుబ్బయ్య కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో హాజరైన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండ పాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్లు వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కూకట్ పల్లి సిఐ వెంకట సుబ్బారావు కి, ఎస్సై చంద్రశేఖర్కి, అధికారులకు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, ఉత్తం చౌదరి, సూర్యనారాయణ, వినాయక యూత్ కమిటీ సభ్యులు నందు, రిత్విక్, రోహిత్, సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి సంగీత్ నగర్‌లో మైనర్ బాలిక దారుణ హత్య

### ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను హత్య చేసిన గుర్తు తెలియని దుండగులు

**కూకట్ పల్లి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి లో దారుణం చోటు చేసుకుంది. గత రెండు సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం సంగీత్ నగర్ లో నివాసం ఉంటూ కృష్ణ, రేణుక దంపతులు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కాగా సోమవారం రోజు లాగానే విధులు నిర్వహించడానికి వారు వెళ్ళిన తర్వాత ఇంట్లో వారి కుమార్తె సహస్రని (12) సంవత్సరాలు కేంద్ర విద్యాలయంలో ఆరవ తరగతి చదువుతుంది. స్కూల్ సెలవు ఉన్నందున ఒంటరిగా ఉన్న ఆ మైనర్ బాలికపై గుర్తుతెలియని వ్యక్తులు అతి దారుణంగా కత్తితో పొడిచి హత్య చేసి పారిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అదనపు సమాచారం అందాల్సి ఉంది.

# నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు

### చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం

### పలు దుకాణాల్లో హెూటల్లో తనిఖీలు నిర్వహించిన శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి







**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడోద్దని ఎవరైనా వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో పలు దుకాణాలు హెూటల్లో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్ వాడుతున్నట్లు గుర్తించారు. వాడుతున్న షాపు యజమానులకు 12 వేలు జరిమానా ను విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కవర్లతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రజలు పర్యావరణాన్ని కాపాడుకోవడానికి జ్యూట్ సంచులు వస్త్ర సంచులు వాడాలని సూచించారు. వ్యాపారులు ప్లాస్టిక్ వాడితే జరిమాణాలు పునరావృతం చేస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించడం మనందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీస్ సర్ విజయేంద్ర మోహన్ బిల్ కలెక్టర్ ప్రశాంత్ రాఘవేందర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### బాకారం,యెన్కెపల్లిలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకలు





**మొయినాబాద్ :ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలో సోమవారం ఉదయం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా ఎల్గని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ..విదేశీ దోపిడి పాలకుల అంతం కోసం, స్వదేశీ పిడిత ప్రజల రక్షణ కోసం కత్తి పట్టిన ప్రజా విప్లవ వీరుడు పాపన్న గౌడ్, చెట్టు ఎక్కితే ఏమేస్తది, కల్లు అమ్మితే ఏమేస్తది, పీడిత పేద ప్రజల బాగు కోసం కొడుతి గోల్కొండ కోటను కొట్టాలి, పేద ప్రజల కష్టాలు తీర్చాలి, అని సామాన్య ప్రజలను అసమాన్య సైనిక వీరులుగా గడ్డి పరకలను సైతం గడ్డ పారలుగా, శత్రువుల గుండెలను చీల్చే, దక్షిణ భారత తెలంగాణ కొదమ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, ఎల్గని వెంకటేష్ గౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో అల్లం డాక్టర్ సాయి కిరణ్ గౌడ్, బత్తుల రాజేష్ గౌడ్, అల్లం హరీష్ గౌడ్, గ్రామంలో గౌండ్ల కులస్తులు పాల్గొన్నారు,

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ గుర్తింపు రద్దు చేయాలి

**నిబంధనలకు విరుద్ధంగా నిధుల కేటాయింపు.**

**టిసిఎ ని బిసిసిఐలో గుర్తించాలి....**




**తిరుమలగిరి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో తవ్విన కొద్ది అక్రమాలు బయటపడుతున్నాయని వెంటనే ఆ అసోసియేషన్ గుర్తింపును రద్దు చేసి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ను బిసిసిఐ లో గుర్తించాలని టిసిఎ ప్రధాన కార్యదర్శి ధారం గురువారెడ్డి డిమాండ్ చేసారు.సోమవారం సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు హెచ్ సి ఎ కోర్టులో కేసులు వేస్తు కాలయాపన చేస్తుందని,కేవలం ఆర్థిక లావదేవిలలోనే కాకుండా ఇతర వ్యవహారాలలో కూడా అసోసియేషన్ సభ్యులు నిధుల అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు.ఈ అక్రమాలకు కెటిఆర్,కవితలే కారణమని,ఈ విషయం ప్రశ్నించి నందుకే తనకు కెటిఆర్ బామ్మర్ది రాజు పాకాల లీగల్ నోటీసులు పంపించారని,అందుకు తాను రిప్లై ఇస్తే ఫైల్ అయ్యిందని,అందుకే మీడియా ముఖంగా సమాధానం ఇస్తున్నాని తెలిపారు.అసలు బిసిసిఐలో మంత్రులు కమిటీలలో ఉండకూడదని స్పష్టంగా చెప్పినప్పటికీ కెటిఆర్ బిసిసిఐ ఐటి సబ్ కమిటీలో కొనసాగారని ఆరోపించారు.ఆయన బంధువు రాజు పాకాల కు బిసిసిఐ టికెట్ కాంట్రాక్టు ఇచ్చారని,దీంతో ఆడిట్ రిపోర్టులో భారీ దోపిడీ జరిగిందని గత 10సంవత్సరాలుగా ఒకే ఆడిట్ రిపోర్ట్స్ ను కాపీ పేస్ట్ చేస్తు వారి అక్రమాలను ముందుకు నడిపిస్తున్నారని ఆరోపించారు.ఈవెంట్స్ నౌ డాట్ కాం ద్వారా టికెట్ల అమ్మకాలు చేశారని,తనకు కేవలం 2019లో మాత్రమే సంబంధం ఉందని చెబుతున్న రాజు పాకాల,2017లో నుండే అమ్మకాలు జరిపినట్లు ఆడిట్ రిపోర్ట్ లో ఆధారాలు ఉన్నాయని అన్నారు.ఆడిట్ రిపోర్టులలో వ్యయ చెల్లింపులు ప్రతి ఏటా ఒకే విదంగా ఉన్నాయని,ఈ రిపోర్ట్ లో అధికారుల తప్పిదముందా,లేక ఆడిటర్ల తప్పిదమా అని తేల్చాలని డిమాండ్ చేసారు.ప్రభుత్వాన్ని మోసం చేయడం కోసమే దొంగ దారిలో జగన్మోహన్ ను అధ్యక్షుడిని చేశారని,ఉత్తమ ,నైపుణ్యం కలిగిన క్రీడాకారులను తయారు చేయడానికి స్థానిక క్లబ్బులకు ప్రతిఏటా 6.10కోట్లు ఇస్తున్నారని,మరి గత 10ఏళ్ల పాటు నైపుణ్యం కలిగిన క్రీడాకారుల ఎందుకు పెరగడం లేదు తగ్గడం లేదని ఆయన ప్రశ్నించారు.కో అపరేటివ్ క్లబ్బులకు ఎందుకు డబ్బులు ఇస్తున్నారని,అసలు హెచ్ సి ఎ లో నల్గొండ క్రికెట్ అసోసియేషన్ ఓటరే కాదు కాని10ఏళ్ల నుండి ఆ క్లబ్బుకు నిధులు కేటాయిస్తుండడం ఎంతవరకు సమంజసం అని అన్నారు.అడ్మినిస్ట్రేటివ్ ఖర్చులు 12కోట్లు ఎలా ఇస్తున్నారని,ఇనిస్టిట్యూషన్స్ 52లో కూడా కొత్త వారిని తీసుకోవడం లేదు,కానీ వీరికి చెల్లింపులు జరిగుతున్నాయని,సమావేశాలు పెడుతున్నారు వాటిపై మినిట్స్ ఎందుకు ఇవ్వడం లేదని,అసలు వీరికి సమావేశాలు పెట్టె అర్హత ఉందా లేదా అని లోతుగా దర్యాప్తు చేయాలని సిఐడి కి పిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సొసైటీ ని వెంటనే రద్దు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని,జూన్ 2025 సమావేశంలో 2023,24సంవత్సరానికి సంబంధించిన రిపోర్ట్ పెట్టడం జరిగిందని,బిసిసిఐ నిబంధనల మేరకే అసోసియేషన్ ను నడిపించాలని నిబంధన ఉన్నప్పటికీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా క్లబ్బులు ఏర్పాటు చేసుకొనన్నారని,అదేకోణంలో అమీర్ పేట్ క్రికెట్ క్లబ్ 2022లో ఏర్పాటు అయ్యిందని,రిజిస్ట్రేషన్ లేని క్లబ్బుల నుండి అసోసియేషన్ లో ఎలా సభ్యత్వం వచ్చిందని ఆయన ప్రశ్నించారు.వెంటనే నిబంధనలు పాటించని సుమారు 155క్లబ్బులను రద్దు చేయాలని,వీరికి మద్దతు ఇచ్చిన అధికారులు,ప్రముఖులపైన రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా తెలంగాణలో క్రికెట్ అభివృద్ధి కోసం టిసిఎ ను బిసిసిఐలో పూర్తి సభ్యులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ టెక్నికల్ కమిటీ మెంబర్ చిత్తరంజన్,సోషల్ మీడియా ఇంచార్జి వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్య సేవలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం



**తిరుమలగిరి ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** పేద ప్రజలకు వైద్య సహకారాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 31మంది లబ్దిదారులకు దాదాపు 10లక్షల విలువజేసే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సితాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే అందజేశారు.ఎంతో కరీదైనా వైద్యం చేయించుకోవడానికి పేద ప్రజలు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకుని జీవిస్తున్నారని,అలాంటి వారికి సిఎంఆర్ఎఫ్ పథకం వరం లాంటిదని అన్నారు.ఈ పథకాన్ని అర్హులైన వారందరికీ సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు.నిరుపేదలకు నాణ్యమైన వైద్యం భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు.ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాసురి సునీత,సామల హేమ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై వర్షం నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి

**ఐదో వార్డులో కృష్ణ వాటర్ సమస్యను పరిష్కరించాలి**

**ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నాం**

**సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజల నిరసన**

**మద్దతిచ్చిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య**



**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** కురుమిద్దలో ఏడవ వార్డులో గుంతల మయమైన రోడ్లు ఇటీవల కురుస్తున్న వర్షాలతో కుంటల్ని తలపిస్తున్నాయని, ఐదవ వార్డులో గత మూడు నెలలుగా కృష్ణ వాటర్ సరఫరా లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని వార్డులోని ప్రజలు నిరసన తెలిపారు. వారికి మద్దతునిచ్చిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడారు. కృష్ణ వాటర్ రాకపోవడంతో ట్యాంకర్ల ద్వారా వాటర్ కొనుగోలు చేస్తున్నామని విషయాన్ని మహిళలంతా తమ దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. గ్రామానికి వచ్చే కృష్ణ వాటర్ ట్యాంకు నిండి పొర్లుతున్న నీటి కొరతతో కష్టాలు తప్పడం లేదని అన్నారు. వార్డులో నీటి సరఫరా ఎందుకు జరగడం లేదో అధికారులు ఇప్పటికి స్పష్టత ఇవ్వలేదన్నారు. ఏడో వార్డులో గుంతలమయమైన రోడ్డుతో వర్షం నీరు నిలవడంతో రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొందన్నారు. అయినా విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వర్షం నీరు నిలవకుండా గుంతల్ని వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద ధర్నాకు పూనుకుంటామని హెచ్చరించారు.

## బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్**

**పెద్ద గోల్కొండ గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు**




**రాజేంద్రనగర్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గోల్కొండ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం గ్రామస్తులకు పనులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల నువ్వు ఏకం చేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో గోల్కొండ కోట తో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోట్లను జయించి సామాన్య ప్రజలకు రాజ్యాధికారాన్ని అందించిన మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన భారత దేశపు తొలి బహుజన చక్రవర్తి గా పేరుగాంచారన్నారు. పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోను అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనాటి యువత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నువ్వు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, వెంకటయ్య గౌడ్, నరసింహ గౌడ్, కుమార్ గౌడ్, సాత్విక్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి







## త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

## రామ నామంతో మారు మోగిన తంగడిపల్లి గ్రామం

**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయఆర్ స్వామి అర్చకత్వంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి ప్రత్యేకమైన పూజలు నిర్వహించే యాగశాలలో పూర్ణావతి తో ముగింపు కార్యక్రమం చేపట్టారు.త్రిదండి అహోబిల పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... హనుమంతుని గుడి లేని ఊరు ఉండదు ప్రతి ఊర్లో హనుమంతుని రూపంలో యువకులంతా హనుమంతుని ఆదర్శంగా తీసుకొని దేశ రక్షణ కోసం ధర్మ రక్షణ కోసం పని చేయాలన్నారు. గోమాతను పూజిస్తే రక్షిస్తే దేశమే బాగుపడుతుంది. రైతులందరూ యువకులందరూ గోరక్షణ చేయండి గోవును మీరు కాపాడితే గోవు మిమ్మల్ని కాపాడుతుంది.ఈ సమాజంలో భగవంతుని నమ్మేవారికి అన్ని మంచే జరుగుతాయి. గుడి కట్టింది గొప్ప కాదు గుడిలో దీపం పెట్టేవాడు గొప్పవాడు యువకులంతా దేశానికి మంచి చేస్తారని ఆశిస్తున్నాను. శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొని ఆశీర్వాదం పొందారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు 35 పైగా హనుమాన్ మాల ధారణ ధరించి స్వామివారికి సేవలను అందించారు.నిత్యం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆరు రోజులుగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సుమారు 5000 మంది భక్తులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులను తీసుకున్నారు.ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజా ఆగి రెడ్డి, పి ఎస్ సి ఎస్ సి చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, చంద్రయ్య గౌడ్, గోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# హైదర్గూడాలోని చిన్న అనంతగిరి శివాలయంలో శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు, గణపతి హోమం

**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** రంగా రెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం హైదర్ గూడలో సోమవారం చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మోంద్ర నర్సింహా ఆధ్వర్యంలో, ఆలయ పూజారి వెంకటేష్ పంతులు కరకములములచే శ్రావణమాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఉదయం గణపతి పూజ, పరమశివునికి అభిషేకం, ఉమామహేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన, తదుపరి గణపతి హోమము, రుద్రహోమము, నవగ్రహాల పూజలు, ఆంజనేయ స్వామికి పూజలు పూర్ణాహుతి నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమములు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుస్తకాల అశోక్, ఎస్. బీ. హరినాథ్, బర్ల మల్లారెడ్డి, కొండమీది హరినాథ్, నారగూడెం మల్లారెడ్డి, మ్యాడం రామేశ్వరరావు, మ్యాడం మధుసూదన్,మోంద్ర అయిలయ్య, చెట్టిగారి చిన్న, ఎం. బాలు ఎస్. జయానంద్ రెడ్డి, యూ. శ్రీకాంత్, మ్యాడం రాము, భబిత సుధాకర్ రెడ్డి, సాబాద స్వప్న విజయ్ కుమార్, కాకులారం రాణీ కృష్ణ దంపతులు, శ్రీనాథ్,అశోక్ సులిగే మల్లేష్, కిరణ్ చారి, సత్యనారాయణ, వెంకటేష్, గౌరిగె రాజు, రావుల జగన్, శెట్టి గారి శేఖర్,రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,బల్వంత్ రెడ్డి, పుస్తకాల శేఖర్, రమేష్,రాజు, సంతోష్, రఘునందన్, శ్రీకాంత్, సులిగే రమేష్, సులిగే శ్రీనివాస్, ఇంద్రారెడ్డి, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసిన శివారెడ్డి మిత్రబృందం



**బాలానగర్, ఆగస్టు18 (ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్ట్ 15 రోజు గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా సోమవారం బాలనగర్ ట్రాన్స్పోర్ట్ యజమాని శివారెడ్డి, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్ కే రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడారు. ఎస్.ఐ నుండి ఏసీపీ వరకు అనేక హోదాలో అనేక ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో శాంతి భద్రతల కాపాడటం విషయంలో వెనకడుగు వేయలేదని అన్నారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం మాజీ చైర్మన్, కుక్కల రాము ముదిరాజ్, తుల్జా భవాని బట్టల షాప్ యజమాని బాల్రాజ్

# మైలార్దేవుపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి)** మైలార్దేవుపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం రంగారెడ్డి రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ గగన్ పహాడ్ లోని డ్రీమ్ వ్యాలీ పరిసర ప్రాంతాల్లో నూతన భూగర్భ డ్రైనేజ్, నూతన సీసీ రోడ్డు కొరకై డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరితగతిన అభివృద్ధి పనుల కోసం నూతన వాటర్ పైప్ లైన్లు, నూతన మంజూరు కోసం ప్రణాళికలు, ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు.విలు



అయినంత త్వరగా పై అధికారులతో మాట్లాడి పనులను ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని బస్తి వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ ఎస్బీ మేనేజర్ ప్రసాద్, జిహెచ్ఎంసి ఏఈ నరసింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, బిజెపి నాయకులు జోగి రవి, తలారి చిన్న,



వల్లూరు శ్రీనివాస్, పుస్తకాల నందు,అజయ్ కుమార్, శ్రీనివాస్, పవన్, బబ్లూ, ఏన్ను శంకర్ రెడ్డి బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారానికై పోరాడిన ధీరుడు పాపన్న గౌడ్









**తిరుమలగిరి ఆగస్టు18 (ప్రజాజ్యోతి)** బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడి సాధించిన చరిత్ర నిలిచిన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.బోయినపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 375వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మహారాష్ట్రలో చత్రపతి శివాజీ,దక్షిణాదిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ లు నాటి మొగలులపై దండెత్తి రాజ్యాధికారాన్ని సాధించారని వారి పోరాటపటిమను ప్రతిఒక్కరు పునికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా గోల్కొండ కోటపై బహుజనుల జెండా ఎగురవేసి 350ఏళ్ల క్రితమే బహుజనుల కోసం పోరాడిన మహనీయుడని అన్నారు.జమిందారులు,భూస్వాములపై మడమ తిప్పని పోరాటాలు చేసి,సామాన్యులకు సంపద పంచిపెట్టిన తెలంగాణ వీరుడని అన్నారు.ఒక సామాన్య వ్యక్తి ఉన్నత శిఖరాలకు ఎలా చేరుకోవచ్చోనని నిరూపించిన పోరాటయోధుడని ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి మధుకర్,మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేయనున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ భూమిపూజలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో కలసి పాల్గొన్నారు.

**బిజెపి ఆద్వర్యంలో...**

350సంవత్సరాలు క్రితమే మొఘల్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన పోరాటయోధుడు సర్దార్ పాపన్న గౌడ్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లిఖార్జున్ అన్నారు.మరాట యోధుడు చత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యవాదులకు సవాలు విసిరి,వారికి కంటి మీద కునుకు లేకుండా చేశాడో,అదేవిధంగా మన తెలంగాణ వీరుడు సర్వాయి పాపన్న సైతం మొఘల్ లతో పాటు జమిందార్లకు ఎదురొడ్డి,పేద,బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచాడని అన్నారు.ఆనాడే సమానత్వ సమా సమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం తెలంగాణ ప్రజలు ఏనాటికి మర్చిపోలేరని ఆయన సేవలను కొనియాడారు.

**బిఆర్ఎస్ ఆద్వర్యంలో.....**

న్యూ బోయిన్‌పల్లి1వ వార్డులోని పెద్ద తోకట్ట,జయ నగర్ కాలనీలలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి,బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సర్దార్ పాపన్న గౌడ్ తెలంగాణ తొలి స్వాతంత్ర సమరయోధుడు అని,ఆయన పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరు హక్కుల సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కూకట్ పల్లి ఫామ్‌హౌస్ పేకాటపై శివచౌదరి ఘాటు వ్యాఖ్యలు



**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బంధువులు నిర్వహిస్తున్న పేకాట శిబిరాన్ని కాపాడేందుకు అధికార యంత్రాంగం, మీడియా ఎందుకు మౌనం వహిస్తోంది? అంటూ కాంగ్రెస్ యువనేత శివచౌదరి మండిపడ్డారు. ఎమ్మెల్యే వియ్యంకుడు తులసిరావు పేరుతో నడుస్తున్న ఫామ్‌హౌస్ నుంచే పేకాట దందా సాగుతున్నా, ఆయన పేరును మీడియాలో రానీయకుండా వారి పై వత్తిడి తీసుక వస్తూ అడ్డుకోవడం వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. అదేవిధంగా పేకాట ఫాంహౌస్ ను సీజ్ చూపిస్తున్నారా లేదా సూటిగా అడిగారు.ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే ఉన్న ఈ ఫామ్‌హౌస్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మీడియా సమావేశం నిర్వహించకపోవడం గట్టిగా అనుమానం రేకెత్తిస్తోందన్నారు. ఎమ్మెల్యే అధికారాన్ని కాపాడేందుకే ఈ నాటకం జరుగుతోందా? లేక బంధువుల దందాను కాపాడేందుకా ? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండలరావు ఫోటోను మొదటి రెండు గంటలు దాచిపెట్టి, తరువాత సోషల్ మీడియాలో లీక్ చేయడం వెనుక కూడా పెద్ద పన్నాగమే ఉందని శివచౌదరి ఆరోపించారు. బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరులో కొందరిని అడ్డుకోవడానికే కావాలనే కొండలరావును మీడియా ముందు బలి చేశారా? లేక నిజంగానే ఇరికించారా ? అని వ్యాఖ్యానించారు. పేకాటలో పట్టుబడిన ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌పై కూడా శివచౌదరి అనుమానం వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేస్తున్న కార్పొరేటర్‌ను ఇరికించటం వెనుక ఎవరి ఆట ఉందో ప్రజలు బాగా గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అనుచరుడి కోసం ప్రత్యర్థి వర్గ కార్పొరేటర్‌ను బలి చేశారా ? అని దుమ్మెత్తిపోశారు. మీడియాకు ఫోన్ చేసి అసలు నిర్వాహకుల పేర్లు బయటకు రానీయకుండా అడ్డుకున్నది ఎవరు? కూకట్పల్లిలో ప్రజలు పేకాట రాయుళ్ల బారిన పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం ఎందుకు నోరు మెదపడం లేదు ? ఈ దందా ఇలాగే కొనసాగితే ప్రజలే బహిరంగంగా సమాధానం అడుగుతారని శివచౌదరి హెచ్చరించారు.

# వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని

**చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్**



**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** కులమతాలకు అతీతంగా వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ సూచించారు. సోమవారం గణేష్ ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లతో కెజీఆర్ గార్డెన్లో పోలీసులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ... వినాయక చవితి మొదలుకొని నిమర్జనం వరకు నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా మండపాల వద్ద సేఫ్టీ అండ్ సెక్యూరిటీ మండపాల వద్ద మైకుల వాడకం, ప్రతి గణేష్ ని మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు సరైన విద్యుత్ కనెక్షన్ వాడకం గణేష్ విగ్రహం లడ్డు మరియు దీపం గురించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. నిమజ్జన సమయంలో డీజే అనుమతి లేదని పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విగ్రహం పెట్టే ప్రతి ఒకరు పోలీసులకు సమాచారం ఇవ్వాలని నిమజ్జనం రోజు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. మండపాల వద్దకు మద్యం సేవించి రావడం అక్కడ పతాలు వాడడం వంటి అసాంఘిక కార్యక్రమాలు చేయవద్దని భక్తిశ్రద్ధలతో వినాయకుని పండుగను జరుపుకుందామన్నారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన పోలీసులకు సమాచారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పోలీస్ శాఖ ఎస్సైలు సంతోష్ రెడ్డి, వనం శిరీష, శిరీష, ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బహుజన ఆత్మగౌరవ ప్రతీక "సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్"





## చేవెళ్లలో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చేవెళ్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..బహుజన ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అణిచివేతకు వివక్షతకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాటం చేశారన్నారు. సంబండ వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా పాపన్న గౌడ్ నిలిచారన్నారు. పాపన్న గౌడ్ నేటి యువతకు ఆదర్శమని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి ,చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజఆగిరెడ్డి, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్,

మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మహిళా అధ్యక్షురాలు దేవర సమతా వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కేశేపల్లి వెంకట్రాంరెడ్డి, యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, సందీప్ గౌడ్, ధనుష్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, శర్వా లింగం, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గౌడ సంఘం నాయకులు ప్రకాష్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, రాము గౌడ్, అంజన్ గౌడ్, రాజు గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,

సుధాకర్ గౌడ్, జయశంకర్ గౌడ్, తలారం కుమార్ గౌడ్, రామా గౌడ్, వినోద్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మాణిక్య రెడ్డి,చాకలి కృష్ణ,బ్యాగరి సుదర్శన్,జై సింహారెడ్డి, మాణిక్ రెడ్డి,

కృష్ణ, స్వామి గౌడ్, డాక్టర్ విజయ్ గౌడ్, మాణిక్యం, పెంటయ్య గౌడ్,ముకుదాం గౌడ్,పడాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## శిధిలమైపోయిన తరగతి గదుల్ని పునర్నిర్మించాలి

**కలెక్టర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు వినతి**

**వినతి అందజేసిన ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు**

**భయంతో విద్యనభ్యసిస్తున్న పాఠశాల విద్యార్థులు**



**యాచారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):** శిధిలమైన తరగతి గదులు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఎప్పుడు కూలుతాయోనని శిధిలావస్థలో ఉన్న పాఠశాలకు తమ పిల్లల్ని పంపేందుకు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు అన్నారు. మంతన్ గౌరెల్లిలో యుపిఎస్ లో శిధిలమైపోయిన తరగతి గదులు, వంటగదిని పునర్నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్ నారాయణరెడ్డి, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణచంద్రరావుకు వినతి ఇచ్చారు. గ్రామంలో పాఠశాల భవనం నిర్మించి 50 ఏళ్లు అవుతుందన్నారు. శిధిలావస్థకు చేరుకున్న తరగతి గదుల్లో విద్యాభ్యాసం ఎలా కొనసాగుతుందన్నారు. విద్యార్థులు భయంతో పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడిలో చదువుకుంటున్న వారంతా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేద పిల్లలు ఉన్నారన్నారు. శిధిలావస్థకు చేరిన తరగతి గదుల వల్ల తల్లిదండ్రులు అప్పులు చేసి ప్రైవేటు బడుల్లో చదివిస్తున్నారని అన్నారు. నూతనంగా 5 తరగతి గదులతో పాటు వంటగదిని పునర్నిర్మించాలని కోరారు. లేనిపక్షంలో తల్లిదండ్రులతో ఆందోళన చేస్తామన్నారు.మాజీ ఎంపీటీసీ తావు నాయక్, మాజీ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు చందు నాయక్, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ తదితరులు వినతి అందజేసిన వారిలో ఉన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం

**డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**

**పాపన్న విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు**



**చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి పాల్గొని స్థానిక నాయకులతో కలిసి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ తొలి రాజు బహుజన రాజాధికార పోరాట యోధుడు మొగులుల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాలపైన పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. అలాంటి వ్యక్తి తెలంగాణ గడ్డపై పుట్టడం గర్వకారణం అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో, శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బేగారి నర్సింలు, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, ముకుందం గౌడ్, కెప్టెన్ అంజన్ గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షులు అబ్దుల్ గని, దండు సత్యం, శ్రీనివాస్ గౌడ్, ఊరడి రాంప్రసాద్, మాణిక్య రెడ్డి, చాకలి కృష్ణ, బ్యాగరి సుదర్శన్,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించిన మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**మున్సిపల్ కమిషనర్ తీరు అంతా నా ఇష్టం**

**చిలుకూరు మాజీ సర్పంచ్ గున్నాల గోపాల్ రెడ్డి**



**మొయినాబాద్ :ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ అజిత్ నగర్ లో సోమవారం ఉదయం బిజెపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా చేశారు, ఈ ధర్నా సందర్భంగా బిజెపి నాయకులు చిలుకూరు మాజీ సర్పంచ్ గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. నూతనంగా జనవరి నెలలో ఏర్పడింది, 9 గ్రామపంచాయతీలను 9 మున్సిపల్ వార్డులో ఏ ఒక్క మున్సిపాలిటీ వార్డులో స్వతంత్ర దినోత్సవం రోజు జెండా ఎగరవేయకపోవటం సిగ్గుచేటు, ఈ విషయం మున్సిపల్ కమిషనర్ ఫోన్ చేసి అడుగుతే, ఫోను స్పందించడు, జెండా ఎందుకు ఎగర వేయలేరని, ప్రశ్నిస్తే అంతా నా ఇష్టం, మేము జెండా ఎక్కడ ఎగరవేయం, మున్సిపల్ ఆఫీస్ దగ్గర ఎగర వేస్తామని సమాధానం చెప్పాడని, ఇలాంటి మున్సిపాలిటీ కమిషనర్ పైన కలెక్టర్, తక్షణమే చర్యలు తీసుకొని, ఇలాంటి మున్సిపాలిటీ కమిషనర్ సస్పెండ్ చేయాలని గున్నాల గోపాల్ రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం, మున్సిపాలిటీ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా ఓబిసి కన్వీనర్ ఎల్గని వెంకటేష్ గౌడ్, బంటు జ్ఞానేశ్వర్, తూర్పు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ యాదవ్, శ్రీరాములు ముదిరాజ్,దప్పు ఆనంద్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

**లిమ్స్ హాస్పిటల్ డాక్టర్ రామ్ రాజ్**

**సిద్దుల గుట్ట జాతర సందర్భంగా లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**2,000 మందికి ఉచితంగా బీపీ, షుగర్, జ్వరం పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ**






రాజేంద్రనగర్, ఆగష్టు 18 (ప్రజా జ్యోతి) స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామ్ రాజ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దుల గుట్ట శ్రీ




వెండికొండ సిద్దేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా శంషాబాద్ లోని లిమ్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామ్ రాజ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి దాదాపు 2,000 మందికి ఉచితంగా బీపీ, షుగర్, జ్వరం, కీళ్ల నొప్పులు లాంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ వెండికొండ సిద్దేశ్వర దేవాలయం చాలా పవిత్రమైన దేవాలయం అని అన్నారు. స్వామివారి జాతర సందర్భంగా ప్రతి సంవత్సరం లిమ్స్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తూ ఉంటామన్నారు. ఈ దేవాలయానికి చుట్టుపక్కల మండలాల నుంచి వేలాదిగా మంది తరలివచ్చి దర్శనం చేసుకుంటారన్నారు. ఈ వర్షాకాలం సందర్భంగా ప్రతి ఒక్కరికి జ్వరము దగ్గు జలుబు లాంటి సోకే ప్రమాదం ఉన్నందున వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడుతున్నదని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల ప్రభావంతో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిమ్స్ హాస్పిటల్ డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ సమావేశం రసాభాస

**మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రతి పనిలో నిర్లక్ష్యం వహిస్తుండు**

**మూడు నెలలకు నిర్వహించే సమావేశానికి మాత్రమే సమాచారం ఇస్తుండు**

**చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు**

**మార్కెట్ కమిటీ అభివృద్ధికి మీ ఇంట్లో నుంచి డబ్బులు ఖర్చు చేస్తున్నారా**

**కార్యదర్శి పై మండిపడ్డ చైర్మన్ వైస్ చైర్మన్**



చేవెళ్ల ఆగస్టు 18(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం జనరల్ బాడీ మీటింగ్ రసభసగా కొనసాగింది. మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రతి పనిలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని డైరెక్టర్లు మండిపడ్డారు. మూడు నెలలకు జరిగే జనరల్ బాడీ మీటింగ్ కు మాత్రమే పిలుస్తున్నారని మార్కెట్ కమిటీ అభివృద్ధి గురించి చర్చించే విషయంలో సమాచారం ఇవ్వడం లేదన్నారు. కార్యాలయం మెయింటినెన్స్ లో హెచ్చుతగులు ఎందుకు జరుగుతున్నాయని శానిటేషన్ చేయడానికి చేతకాని మార్కెట్ కమిటీ అని డైరెక్టర్లు మండిపడ్డారు. గతి లేని మార్కెట్ కమిటీగా తయారైందని రాత్రివేళల్లో మార్కెట్లో ఒక్క లైటు కూడా వెలగడం లేదని పిచ్చి మొక్కలతో నిండిపోయిన గడ్డికి గడ్డి మందు కొట్టడం లేదని మొన్న జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే వస్తే కూడా ఒక్క డైరెక్టర్ కూడా సమాచారం ఇవ్వకుండా జెండా ఎగరవేశారని అన్నారు. డైరెక్టర్లు అడిగే ప్రశ్నలకు తడబడుతూ పేపర్లు తిప్పుతూ సమాధానం ఇచ్చారు కార్యదర్శి. డైరెక్టర్లు ప్రశ్నలకు మీరే సమాధానం చెప్పాలని మార్కెట్ అభివృద్ధికి మీ ఇంట్లో నుంచి ఖర్చు చేస్తున్నార అని చైర్మన్ వైస్ చైర్మన్ కార్యదర్శి పై మండిపడ్డారు. మార్కెట్ కమిటీ ఏ విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని కార్యదర్శి మహేందర్ కు చైర్మన్ పెంటయ్య గౌడ్ రాములు సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ మన అందరిదీ ఎవరు పిలవవలసిన అవసరం లేదని అందరూ రావాలని వైస్ చైర్మన్ రాములు డైరెక్టర్లకు తెలిపారు. ఇకముందు ఎలాంటి పొరపాలు జరగకుండా చూసుకుంటామని చైర్మన్ పెంటయ్య గౌడ్ అన్నారు.

చేవెళ్ల మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. రైతులకు సహకరిద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, అగ్రికల్చర్ ఎడిఏ సురేష్ బాబు డైరెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్‌లో వరకట్న మరణ కేసు నమోదు

శేరిలింగంపల్లి,ఆగస్టు 18 (ప్రజాజ్యోతి):

ఫిర్యాదుదారు జె. సుమలత భర్త కిరణ్,వయస్సు 34 సంవత్సరాలు,ప్రాంతం గృహిణి, కులం: ఎస్సీ-మాల, గ్రామము ఇంటి నెంబరు 6-2-59, గణేష్ నగర్, జమ్మికుంట, కరీంనగర్ అని పోలీసుల ముందు ఫిర్యాదుదారుడు తెలియజేశారు. మృతుడు జె. కావ్య ఏ మానస భర్త జి. రాజు, వయస్సు 29 సంవత్సరాలు, ప్రాంతం పనిమనిషి సేవకుడు, ప్రాంతం గోపన్‌పల్లి గ్రామం,శేరిలింగంపల్లి. కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు ఏమిటంటే, ఫిర్యాదుదారుడు తన సోదరి కావ్య ఏ మానస, వయస్సు 29 సంవత్సరాలు, వృత్తి పనిమనిషి సేవకుడు, జి. రాజు, తండ్రి ఇలయ్య, వయస్సు 36 సంవత్సరాలు,వృత్తి సెక్యూరిటీ గార్డు, శేరిలింగంపల్లి లోని గోపన్‌పల్లి గ్రామంలో నివసిస్తున్నారు. వివాహం అయినప్పటి నుండి, ఆమె భర్త ఆమెను శారీరక ంగా,మానసికంగా వేధిస్తూ,అదనపు కట్నం డిమాండ్ చేస్తూ,పిల్లలను కనలేకపోతున్నానని వేధిస్తున్నాడు. అంతేకాకుండా,ఆమె అత్తగారు లక్ష్మి మామగారు ఇలయ్య ఆమెను అసభ్యకరమైన భాషలో తిట్టేవారు. ఆమె వదిన రమ,నీ ఆరోగ్యం బాగాలేదు,నువ్వు డబ్బు తీసుకురాలేదు అని చెప్పేది,మూలికా మందులు కూడా తినమని బలవంతం చేసేది. మృతురాలు ఈ వేధింపుల గురించి ఫిర్యాదుదారునికి ఫోన్ ద్వారా తెలియజేసేది. అయితే,గత మూడు రోజులుగా,మృతురాలు ఫిర్యాదుదారుని సంప్రదించలేదు, ఫిర్యాదుదారుడు ఆమెకు కాల్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, ఆమె స్పందించలేదు. 17.08.2025న, మధ్యాహ్నం గంటల సమయంలో,ఫిర్యాదుదారునికి ఆమె సోదరి భర్త రాజు నుండి ఫోన్ కాల్ వచ్చింది, కావ్య ఏ మానస ఒక చున్ని సహాయంతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలియజేసింది. తన భర్త,అత్తమామలు నిరంతరం మానసిక మరియు శారీరక వేధింపుల కారణంగా, తన సోదరి ఆత్మహత్యకు పాల్పడిందని ఫిర్యాదుదారురాలు పేర్కొన్నారు. తన సోదరి మరణంపై ఫిర్యాదుదారుడు తన సోదరి భర్త మరియు అత్తమామలపై అనుమానం వ్యక్తం చేశారు.

చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పొంగి పొర్లిన కోట్ పల్లి అలుగు పరిశీలించిన మండల అధికారుల బృందం,

ధారూర్ ఆగస్ట్ 18(ప్రజా జ్యోతి ) గత కొన్ని రోజులుగా కురు స్తున్న ఎడతెరిపిలేని వానలతో మండల ంలో వాగులు,చెరువులు పొంగిపొర్లుతు న్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో మండల అధికారులు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపడుతున్నారు. తహసీల్దార్ షాజిదా బేగం, మండల అభివృద్ధి అధికారి నర్సింలు,ఎస్ఐ రాఘవేందర్,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,డిప్యూటీ తహసిల్దార్ విజయేం దర్,సోమవారం కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు ను పరిశీలించారు. గ్రామాలలో మండల అధికారులు ఎప్పటికప్పుడు పర్యటిస్తూ రక్షణ చర్యలను పర్యవేక్షి స్తున్నారు. కోట్ పల్లి అలుగు,ఉధృతంగా ప్రవ హిస్తుం డడంతో అక్కడ రోడ్డుకు అడ్డంగా పోలీస్ లు బరికేడ్ లు కంప చెట్లు వేసి అటువైపు ఎవ్వరూ వెళ్లకుండా ఏర్పాటు చేయించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారుల వెంబడి



నాగసముందర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,అల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్,ఉన్నారు.